# తొలివెలుగు

జాతీయ దిన పత్రిక

మన భాష.. మన పత్రిక..

https://tholivelugu.com/

హైదరాబాద్ సంపుటి:01 సంచిక: 36 14-2-2026 వెల: రూ.2/- పేజీలు: 06



విలేకరులు కావలెను

తొలివెలుగు

జాతీయ దిన పత్రిక

మన భాష.. మన పత్రిక..

www.epaper.tholivelugu.com

Contacts

తెలంగాణ

94911 34365

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో

తొలివెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు.




## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే హవా..

- తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ విజయం
- 116 మున్సిపాలిటీలకు గాను 66 కైవసం చేసుకున్న అధికార పార్టీ
- 13 మున్సిపాలిటీలతో రెండో స్థానంలో బీఆర్ఎస్
- 37 చోట్ల హంగ్.. ఛైర్మన్ ఎన్నికల్లో స్వతంత్రులదే కీలకపాత్ర
- ప్రధాన కార్పొరేషన్లలోనూ కొనసాగిన కాంగ్రెస్ ఆధిపత్యం

2లో

### మున్సిపల్ ఎన్నికల్లో విజయంపై ప్రియాంక గాంధీ అభినందన

- సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కారణంగానే ప్రజలు పట్టం కట్టారన్న ముఖ్యమంత్రి
- ప్రజాపాలనకు ఈ ఫలితాలు నిదర్శనమన్న మల్లు భట్టివిక్రమార్క





## వాకౌట్ చేయటం మాకేం ఫ్యాషన్ కాదు..

- టీడీపీలో మార్పు వస్తుందనే ప్రయత్నం!
- మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్
- వాకౌట్ చేయటం మాకేం ఫ్యాషన్ కాదు
- టీడీపీలో మార్పు వస్తుందనే మా ప్రయత్నం

2లో




### కాంగ్రెస్‌పై వ్యతిరేకతకు స్పష్టమైన సంకేతం

- మున్సిపల్ ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- అన్ని ప్రయత్నాలు చేసినా ప్రజల మనసు గెలవలేకపోయారు
- పట్టణాల్లో కూడా బీఆర్ఎస్‌నే ప్రధాన ప్రత్యామ్నాయంగా ఓటర్లు నిలబెట్టారు

2లో


# 20 నెలల్లో ఎంతో చేశాం



- జగన్ విధ్వంసం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది
- పీపీపీ విధానంతో సంపద సృష్టి
- ముఖ్యమంత్రే చట్ట వ్యతిరేకంగా చేస్తే ఎవరికి చెప్పుకోవాలి?
- తాడేపల్లి ప్యాలెస్ సమీపాన హెలిప్యాడ్ కోసం భూమి అడిగారు
- ఇవ్వలేదని 22ఏలో పెట్టేశారు
- ఆ హెలిప్యాడ్, అప్రోచ్ రోడ్డుకు రూ.33 లక్షల ప్రజాధనం ఖర్చు
- ల్యాండ్ రికార్డులన్నీ అస్తవ్యస్తం వాటిని ఈ ఏడాదే ప్రక్షాళన చేస్తాం

అమరావతి: కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 20 నెలల్లో ఎంతో చేశామని, సంక్షేమం–అభివృద్ధి సమతూకంగా సుపరిపాలన ప్రజలకు అందుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఆయన ప్రసంగించారు. జగన్ పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందన్నారు. ఆ విధ్వంసంపై అధికారంలోకి వస్తూనే 7 శ్వేతపత్రాలు విడుదల చేశామని చెప్పారు. రాష్ట్రంలో పీపీపీ విధానంతో

- మిగతా 2వ పేజీలో



# సేవా తీర్థ్'లోకి మోదీ

- ప్రధానమంత్రి కార్యాలయ నూతన భవనం ప్రారంభం
- కర్తవ్య భవన్1, 2లను ప్రారంభించిన ప్రధాని మోదీ
- రూ. 100 ప్రత్యేక నాణెం, పోస్టల్ స్టాంప్ విడుదల
- కొత్త కార్యాలయంలో తొలి రోజు పలు సంక్షేమ పథకాలకు శ్రీకారం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి కార్యాలయ చిరునామా మారిపోయింది. బ్రిటిష్ కాలం నాటి సౌత్ బ్లాక్ నుంచి కొత్త కార్యాలయం 'సేవా తీర్థ్'లోకి ప్రధాని నరేంద్ర మోదీ అడుగుపెట్టారు. ఢిల్లీని దేశ ఆధునిక రాజధానిగా మార్చి 95 ఏళ్లయిన సందర్భంగా ప్రధానమంత్రి కార్యాలయ(పీఎంఓ) నూతన భవనం సేవా తీర్థ్‌ను ప్రధాని మోదీ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు.

- మిగతా 2వ పేజీలో



## గతంలో జరిగిన తప్పులు పునరావృతం కారాదు.

- దేవాలయాల పరిరక్షణపై పవన్ కీలక వ్యాఖ్యలు..
- పాలక మండళ్లు బాధ్యతగా ఉంటే ఆలయాల్లో అపచారాలు జరగవు..
- గత పాలక మండలి బాధ్యతగా వ్యవహరిస్తే తిరుమలలో అపచారాలు జరిగేవి కాదు..
- రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించుకోవాలి..
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

2లో

## లోకేశ్ ఇంట కూటమి నేతల సందడి..

- మంత్రి లోకేశ్ సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం
- చిత్తూరు, అనకాపల్లి కూటమి నేతలకు ఆత్మీయ విందు
- కుటుంబ సభ్యులతో కలిసి హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు
- వినతుల పురోగతిపై ప్రజాప్రతినిధులకు నివేదికల అందజేత
- మహిళలకు కానుకగా మంగళగిరి పట్టుచీరలు



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ రాజకీయాల్లో ఒక సరికొత్త, ఆరోగ్యకరమైన సంప్రదాయానికి శ్రీకారం చుట్టడం తెలిసిందే. కూటమిలోని ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులతో వ్యక్తిగత బంధాన్ని బలోపేతం చేసే దిశగా పార్లమెంటు సెగ్మెంట్ల వారీగా ఆత్మీయ విందు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా నిన్న మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం కూటమి ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులతో సమావేశం అయిన లోకేశ్... ఇవాళ రాత్రి

- మిగతా 2వ పేజీలో



### ఆ నమ్మకంతోనే బతుకుతున్నా

- డీకే శివకుమార్ సీఎం కావాలని ఆయన మద్దతుదారుల ఆకాంక్ష
- కష్టపడితే ఫలితం తప్పకుండా ఉంటుందని డీకే వ్యాఖ్య
- అధికార మార్పిడిపై హైకమాండ్ పిలుపు గురించి తనకు తెలియదన్న డీకే
- పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉంటానని స్పష్టీకరణ

2లో

జాతీయ దిన పత్రిక
తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..



## ఆ నమ్మకంతోనే బతుకుతున్నా

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పుడూ నమ్మకంతోనే జీవిస్తున్నానని, కష్టపడి పనిచేస్తే ఫలితం తప్పకుండా వస్తుందని అన్నారు. "శ్రమ ఎక్కడ ఉంటుందో, అక్కడ ప్రతిఫలం ఉంటుంది. భక్తి ఎక్కడ ఉంటుందో, అక్కడ భగవంతుడు ఉంటాడు," అని ఆయన శుక్రవారం వ్యాఖ్యానించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో, ఆ తర్వాత టిప్టూరులో విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన ఈ విధంగా స్పందించారు. ఢిల్లీ పర్యటన తర్వాత మీలో విశ్వాసం పెరిగిందా అని ప్రశ్నించగా, పై వ్యాఖ్యలనే పునరుద్ఘాటించారు. అధికార మార్పిడిపై చర్చించేందుకు ఫిబ్రవరి 17న మిమ్మల్ని, సీఎం సిద్ధరామయ్యను హైకమాండ్ ఢిల్లీకి పిలిచిందనే వార్తలపై స్పందిస్తూ.. "ఆ విషయం నాకు తెలియదు. కాలమే సమాధానం చెబుతుంది," అని అన్నారు.

## గతంలో జరిగిన తప్పులు పునరావృతం కారాదు.

దేవాలయాల పరిరక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పాలక మండళ్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే దేవాలయాల్లో అపచారాలు జరగవని, రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పాలక మండళ్లపై ఉందని పవన్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలోనే ఎన్నో అపచారాలు జరిగాయన్నారు. నాటి పాలక మండలి బాధ్యతగా వ్యవహరిస్తే తప్పులు జరిగేవి కాదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఆలయ పాలక మండళ్లు గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు, అపచారాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా నిర్మించిన శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ రోడ్డును వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి వర్చువల్ గా ప్రారంభించారు పవన్ కల్యాణ్.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఆలయాలు నాగరికతకు చిహ్నాలు అన్నారు. మన కళలు, మన వారసత్వం, మన సంస్కృతి, ధర్మ పరిరక్షణ ఆలయాలతో ముడిపడి ఉన్నాయి. అరుణాచలంలో గిరిప్రదక్షణ చేస్తారు అని తెలుసు.. నాకు గిరిప్రదక్షణ చేయాలని చాలా కోరిక ఉంది. దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు, భక్తుల కోరిక మేరకు త్వరలో శ్రీకాళహస్తి క్షేత్రాన్ని సందర్శించి కచ్చితంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటాన్నారు.. శివరాత్రికి రెండు రోజుల ముందు ఈ శ్రీకాళహస్తి గిరి ప్రదక్షణ మార్గాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు పవన్.. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణ అంశాన్ని చాలా నిర్లక్ష్యం చేసిందన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దేవాదాయ మంత్రిగా రామనారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరించాక ఆలయాల పరిరక్షణను ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకువెళ్తున్నాం అన్నారు. నిరాదరణకు గురైన ఎన్నో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని.. భక్తులు కోరుకుంటే ఏజెన్సీలో కూడా ఆలయాలు నిర్మించాలన్న ఆయన గొప్ప సంకల్పానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో విజయంపై ప్రియాంక గాంధీ అభినందన

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన వేళ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీతో భేటీ అయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ భారీ విజయం సాధించడంపై వారి మధ్య చర్చ జరిగింది. అత్యధిక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దక్కించుకోవడంపై హర్షం వ్యక్తం చేసిన ప్రియాంక గాంధీ... రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కారణంగానే ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారని ఈ సందర్భంగా ప్రియాంక గాంధీతో రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గెలుపుపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పందించారు. రెండున్నరేళ్ల ప్రజాపాలనకు ఈ ఫలితాలు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ సంక్షేమ, అభివృద్ధి పాలనకు ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకం, విశ్వాసం ఆదరణగా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా శ్రమించారని ప్రశంసించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే హవా..

హైదరాబాద్: పురపాలక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపొందింది. మొత్తం 66 మున్సిపాలిటీలు, రామగుండం, నల్లగొండ, మంచిర్యాల కార్పొరేషన్లలో విజయకేతనం ఎగురవేసింది. మరో ఐదారు మున్సిపాలిటీలు, మరో కార్పొరేషన్‌ను కూడా దక్కించుకునే దిశగా పావులు కదుపుతోంది. ఇక ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ రెండో స్థానంలో నిలిచింది. ఆ పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా 13 పురపాలికల్లో విజయం సాధించింది. బీజేపీ, ఎంఐఎం విషయానికి వస్తే ఏ ఒక్క మున్సిపాలిటీలోనూ పూర్తి స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. అయితే కరీంనగర్ కార్పొరేషన్‌లో మంచి ఫలితాలు సాధించిన కమలం పార్టీ.. పీఠాన్ని సొంతంగా కైవసం చేసుకోవడంలో వెనుకబడింది. ఇక దాదాపు 36 మున్సిపాలిటీలతో పాటు మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, కొత్తగూడెం కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడింది. ఎంఐఎం, సీపీఐ, సీపీఎం అభ్యర్థులతో పాటు స్వతంత్రులు పలు వార్డు స్థానాల్లో విజయం సాధించారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కాంగ్రెస్‌తో తలపడిన సీపీఐ ఆ పార్టీకి దీటుగా విజయాలను సాధించినా మ్యాజిక్ ఫిగర్‌ను మాత్రం దక్కించుకోలేకపోయింది.

## లోకేశ్ ఇంట కూటమి నేతల సందడి..

ఉండవల్లిలోని తన నివాస ప్రాంగణంలో చిత్తూరు, అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని కూటమి ప్రజాప్రతినిధులకు, వారి కుటుంబ సభ్యులకు ఆత్మీయ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కుటుంబసభ్యులతో సహా విచ్చేసిన ప్రజాప్రతినిధులకు మంత్రి లోకేశ్ స్వయంగా ఎదురేగి ఆప్యాయంగా స్వాగతం పలికారు. వారి కుటుంబ సభ్యులను పలకరించి, పరిచయం చేసుకున్నారు. స్పీకర్, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే అనే హోదాలకు అతీతంగా అందరూ కుటుంబ సభ్యుల్లా కలిసిపోయారు. సరదా సంభాషణలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ విందు కొనసాగింది. ఈ సమావేశం ఒక పిక్నిక్‌ను తలపించిందని నేతలు ఆనందం వ్యక్తం చేశారు. లోకేశ్ కేవలం ఆతిథ్యానికే పరిమితం కాకుండా, పాలనపైనా తనదైన ముద్ర చూపించారు. ఆయా ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి పనులపై గతంలో ఇచ్చిన వినతుల పురోగతిపై ఒక నివేదికను తయారు చేయించి, వారికి స్వయంగా అందజేశారు.

# సేవా తీర్థ్'లోకి మోదీ

(మొదటి పేజీ తరువాయి)

ఇకపై ఇక్కడి నుంచే ఆయన అధికారిక కార్యకలాపాలు నిర్వహిస్తారు. మోదీ పలువురు కేంద్ర మంత్రులు, అధికారులతో కలిసి సేవా తీర్థ్ కాంప్లెక్స్‌కు చేరుకున్నారు. సేవా తీర్థ్‌తోపాటు కర్తవ్య భవన్1, 2లను ప్రారంభించారు. పీఎంఓలో గణేశుడి విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించారు. సేవా తీర్థ్ ఫలకాన్ని ఆవిష్కరించారు. ఫలకంపై దేవనాగరి లిపిలో సేవా తీర్థ్ అని లిఖించగా, దాని కింద నాగరిక్ దేవో భవ(పౌరుడే దేవుడు) అని లిఖించారు. సేవా తీర్థ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని రూ.100 ప్రత్యేక నాణెం, పోస్టల్ స్టాంప్ సైతం ప్రధానమంత్రి విడుదల చేశారు. కొత్త భవనంలో మోదీ తొలి రోజు అధికారిక విధులు ప్రారంభించారు. మహిళలు, రైతులు, యువతతోపాటు వృద్ధుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి పౌరుడికి జీవన భద్రత కల్పించేందుకు ఉద్దేశించిన 'పీఎం రాహత్' పథకానికి అనుమతి ఇస్తూ ఫైల్‌కు సంతకం చేశారు. లఖ్‌పతీ దీదీల సంఖ్యను ఆరు కోట్లకు పెంచడానికి మరో ఫైల్‌పై సంతకం పెట్టారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ప్రధాన కార్యదర్శులు పి.కె.మిశ్రా, శక్తికాంత దాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పీఎం రాహత్ పథకం కింద.. ప్రమాదాలకు గురైనవారికి రూ.1.5 లక్షల దాకా నగదు రహిత చికిత్స అందిస్తారు. డబ్బు లేకపోయినా బాధితులకు అత్యవసర చికిత్స తప్పనిసరిగా




అందించాలన్నదే ఈ పథకం లక్ష్యమని అధికారులు వెల్లడించారు. మూడు కోట్ల మంది మహిళలను 2027 మార్చి నెల నాటికి లఖ్‌పతీ దీదీలుగా తీర్చిదిద్దాలని మోదీ ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకోగా, ఇప్పటికే అది పూర్తయ్యింది. ఒక ఏడాది ముందే మూడు కోట్ల మంది లఖ్‌పతీ దీదీలుగా మారారు. 2029 మార్చి నెల నాటికి మొత్తం ఆరుకోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చాలని ప్రధాని మోదీ తేల్చిచెప్పారు. అధికారులకు టార్గెట్ విధించారు. మరోవైపు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధిని రూ.2 లక్షల కోట్లకు పెంచారు. ఈ నిధికి గతంలో రూ.లక్ష కోట్లు మాత్రమే కేటాయించారు. ఇప్పుడు రెట్టింపు చేశారు. అలాగే రూ.10,000 కోట్లతో 'స్టార్టప్ ఇండియా ఫండ్ ఆఫ్ ఫండ్స్(ఎఫ్ఓఎఫ్) 2.0'కు మోదీ అనుమతి మంజూరు చేశారు. ఈ నిధితో నూతన ఆవిష్కరణలకు మరింత ప్రోత్సాహం అందించబోతున్నారు. ప్రధానమంత్రి కార్యాలయం( పీఎంఓ) సేవా తీర్థ్‌లో కొలువు దీరగా, కేబినెట్ సెక్రెటేరియట్ ఆఫీసు, జాతీయ భద్రతా మండలి సచివాలయ కార్యాలయంతోపాటు పలు కేంద్ర ప్రభుత్వ శాఖలను కర్తవ్య భవన్1, 2లలోకి తరలిస్తున్నారు. ఢిల్లీలో వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న ఆయా కార్యాలయాలు ఒకేచోట కొలువుదీరబోతున్నాయి. బ్రిటిష్ వలస పాలకుల ఆనవాళ్లను క్రమంగా వదిలించుకొనే కార్యక్రమాన్ని ప్రధాని మోదీ 2014 నుంచే ఆరంభించారు. ఇందులో భాగంగా అత్యాధునిక వసతులతో నూతన పార్లమెంట్ భవనంతోపాటు సేవా తీర్థ్ భవనం నిర్మించారు. రాజ్‌పథ్ పేరును కర్తవ్య పథ్‌గా మార్చారు. బ్రిటిష్ పాలకులు మన మనసును బానిస మనస్తత్వంతో నింపేశారని, దాన్ని తప్పనిసరిగా వదిలించుకోవాలని మోదీ తరచుగా చెబుతున్న సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి కార్యాలయాన్ని ఇకపై సేవా తీర్థ్‌గా పిలవాలని అధికారులు స్పష్టంచేశారు.

## కాంగ్రెస్‌పై వ్యతిరేకతకు స్పష్టమైన సంకేతం

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతకు స్పష్టమైన సంకేతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు వ్యాఖ్యానించారు. అధికార పార్టీ 'సామ, భేద, దాన, దండోపాయాలు'అన్నీ ప్రయోగించినా ప్రజల మనసు గెలవలేకపోయిందన్నారు. డబ్బు, మద్యం, అధికార యంత్రాంగ దుర్వినియోగం పరాకాష్టకు చేరినా ఓటర్లు భయపడలేదని స్పష్టం చేశారు. శుక్రవారం మున్సిపల్ ఫలితాల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. '123 చోట్ల ఎన్నికలు జరిగితే 15 స్థానాల్లో ప్రత్యక్షంగా గెలిచాం. 30 చోట్ల హంగ్ పరిస్థితి నెలకొన్నది. మరో 1015 చోట్ల బీఆర్ఎస్ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా ఉంది. ఓవరాల్‌గా చూసుకుంటే 117 స్థానాల్లో బలమైన ఫలితాలు సాధించాం. అధికారంలో లేని పార్టీగా ఇదే ప్రజాభిప్రాయం. స్థానిక సంస్థల ఎన్నికలు సాధారణంగా అధికార పార్టీకి వన్‌సైడ్ అవుతాయి. మంచి పరిపాలన ఉంటే 8090 శాతం స్థానాలు గెలుస్తారు. కానీ ఇక్కడ పరిస్థితి ఉల్టా ఉంది. ఇది కాంగ్రెస్‌కు హెచ్చరిక. మొన్న పంచాయతీ ఎన్నికల్లో రెండేళ్లు కూడా నిండకముందే కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారు. 4 వేల పైచిలుకు గ్రామాల్లో బీఆర్ఎస్ సర్పంచ్‌లు గెలిచారు. ఇప్పుడు పట్టణాల్లో కూడా బీఆర్ఎస్‌నే ప్రధాన ప్రత్యామ్నాయంగా నిలబెట్టారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను గద్దె దించే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని ఈ ఫలితాలు తేల్చాయి. హంగ్ వచ్చిన చోట్ల ఏ వైఖరి అవలంబించాలనే విషయంలో పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌తో చర్చించి, స్థానిక నాయకత్వ అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకుంటాం..'అని కేటీఆర్ చెప్పారు. 'రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నా ఇద్దరూ కలిసి రాజకీయాలు చేస్తున్నారు. వారిని అడ్డుకునేందుకు అవసరమైతే లౌకిక శక్తులతో కలిసి పనిచేస్తాం. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియాతో కలిసి చెన్నూరు, క్యాతనపల్లి ప్రాంతాల్లో పోటీ చేసి విజయాన్ని సాధించాం. నేనే రాజు, నేనే మంత్రి అనుకునే వారు చాలామంది వచ్చారు, పోయారు. ప్రజల చైతన్యాన్ని తక్కువ అంచనా వేస్తే గాలి తీసుకుపోతుంది. ఇందిరాగాంధీ, ఎన్టీ రామారావులనూ ఓడించిన దేశమిది. మీ ప్రభుత్వంపై అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రండి. ప్రజల తీర్పే అసలు ఇండికేటర్..'అని కేటీఆర్ సవాల్ చేశారు.


## వాకౌట్ చేయటం మాకేం ఫ్యాషన్ కాదు..

ప్రభుత్వం అసత్యాలు మాట్లాడుతుందంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్ అయ్యారు. తమకు వాకౌట్ చేయటం ఫ్యాషన్ అని కొందరు మాట్లాడుతున్నారని.. అది ఫ్యాషన్ కాదని, అలా చేస్తే అయినా కూటమి ప్రభుత్వంలో మార్పు వస్తుందని భావిస్తున్నామని తెలిపారు. తాము సమాధానాలు చెప్తే వినాలని.. అవాస్తవాలు మాట్లాడటం సరికాదన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా సభ నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రశ్నకి వైసీపీ సభ్యులు వాకౌట్ అయ్యారు. మండలిలో వైసీపీ ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూడ 'రూ.8500 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలున్నాయి. ఇప్పటికి కేవలం రూ.700 కోట్లు మాత్రమే కూటమి ప్రభుత్వం చెల్లించింది. ఇంకా రూ.7800 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలున్నాయి. వైఎస్ జగన్ హయాంలో ఎప్పటి బకాయిలు అప్పుడే చెల్లించారు. కూటమి ప్రభుత్వం 8 విడతల బకాయి పెట్టింది' అని అన్నారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూడ'అసలు మేం బకాయిలు పెట్టలేదని వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్తున్నారు. ఏ క్వార్టర్ కు ఆ క్వార్టర్ చెల్లింపులు చేశామనడం అవాస్తవం. ఇప్పటి వరకు రూ.1859 కోట్లు చెల్లించాం. ఈ విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల బకాయిలు పూర్తిగా చెల్లించాం. కాలేజీలకు ఇప్పటికే చెల్లింపులు చేసిన విద్యార్థులకు వారి ఖాతాల్లోకి నగదు వేస్తాం. గతంలో కొన్ని తప్పుడు విధానాల్లో అప్పటి ప్రభుత్వం చెల్లింపులు చేసింది. అన్నింటినీ అధిగమించి ముందుకు వెళ్తున్నాం' అని చెప్పారు. శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూడ 'గత ప్రభుత్వ హయాంలో నాలుగు వేల కోట్లు బకాయి ఉందని చెప్పటం అవాస్తవం. ఎన్నికల కోడ్ రావటంతో ఒక్క క్వార్టర్ మాత్రమే బాకాయి పెట్టాం. అది కూడా అప్పటి ప్రతిపక్షం ఎలక్షన్ కమిషన్కు ఫిర్యాదు చేయటం వల్ల మాత్రమే పెండింగ్ పెట్టాల్సి వచ్చింది. అసలు ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న బకాయిలు ఎప్పటిలోపు చెల్లిస్తారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూడ 'విపక్షనేత బొత్స గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెప్పిన దానిలో నిజం లేదు. మేము అన్నీ రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నాం. విద్యాశాఖ మంత్రిగా వాస్తవాలు చెప్పే హక్కు మాకుంది. గత ప్రభుత్వం 4064.59 కోట్లు బకాయలు పెట్టి వెళ్ళింది. నేను మాట్లాడిన దానికి అన్నీ ఆధారాలు సభ ముందు ఉంచుతాం' అని అన్నారు.

# 20 నెలల్లో ఎంతో చేశాం

(మొదటి పేజీ తరువాయి)

సంపద సృష్టి జరుగుతోందన్నారు. రోడ్లు, రేవులు, విమానాశ్రయాలను ఈ పద్ధతిలోనే నిర్మిస్తున్నట్లు తెలిపారు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట్‌నర్‌షిప్ (పీ-4) కార్యక్రమంతో భవిష్యత్‌లో మంచి ఫలితాలొస్తాయన్నారు. గత పాలనలో ల్యాండ్ రికార్డులన్నీ అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భూవివాదాలకు సంబంధించిన ఫిర్యాదులే అందుతున్నాయన్నారు. అడిగిన భూములివ్వకపోతే వాటిని 22ఏలో పెట్టారన్నారు. చట్టాలు చేసిన ముఖ్యమంత్రే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్ సమీపంలో హెలిప్యాడ్ కోసం ఓ భూమి అడిగారని.. ఇవ్వలేదని దానిని నిషేధ భూముల జాబితాలో చేర్చారని తెలిపారు. తర్వాత ఆ హెలిప్యాడ్, అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి రూ.33 లక్షల ప్రజాధనం మంజూరు చేస్తూఏకంగా జీవోనే ఇచ్చారని ఆక్షేపించారు. మదనపల్లె ఆర్డీవో కార్యాలయంలోని రెవెన్యూ రికార్డులు తగులపెట్టారని గుర్తుచేశారు. వాళ్లు చేసిన పాపం కడగడానికి ఏడాది పట్టిందన్నారు. ఈ ఏడాదే రెవెన్యూ రికార్డులన్నీ ప్రక్షాళన చేసి రాజముద్రతో పాస్ పుస్తకాలు జారీచేస్తామన్నారు. ప్రతి ఒక్కరి భూమికీ భద్రత కల్పించేలా కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పనిచేస్తున్నాయన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఆదుకున్నందుకు కేంద్రానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం ఇంకా ఏం చెప్పారంటే.. గత పాలకులు రాష్ట్ర ప్రజలపై రూ.32,166 కోట్ల విద్యుత్తు భారం మోపారు. విద్యుత్ వాడకుండానే సోలార్, విండ్ ప్రాజెక్టుల్లో రూ.9 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది. మొత్తంగా రూ.1,22,422 కోట్ల విద్యుత్ బకాయిలు పెట్టి పోయారు. 78 నుంచి 90 శాతం మేర కరెంటు చార్జీల భారం వేశారు. కరెంటు చార్జీలు పెంచబోమని మేం చెప్పాం. దానికి కట్టుబడి ఉన్నాం. రూ.4,860 కోట్ల ట్రూ అప్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది. వచ్చే మూడేళ్లలో కూడా విద్యుత్ చార్జీలు పెంచం. వచ్చే మూడేళ్లలో ఉత్తరాంధ్రలోని అన్ని ప్రాజెక్టులనూ పూర్తి చేస్తాం. పోలవరం-వంశధారను అనుసంధానిస్తాం.



ఎడమ కాలువ ద్వారా ఈ ఏడాది అనకాపల్లి వరకూ నీటిని తీసుకెళ్తాం. ఎన్టీఆర్ రాయలసీమలో హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులు చేపట్టారు. ఇప్పుడు హంద్రీ-నీవా కాలువలను పూర్తి చేసి కుప్పం వరకూ నీళ్లు తీసుకెళ్లాం. చెరువులు నింపాం. రాయచోటికి కూడా నీరు తీసుకెళ్తాం. గాలేరు-నగరి ద్వారా వచ్చే ఏడాది కడపకూ నీళ్లు తరలిస్తాం. గత పాలకులు రాజకీయ కక్షతో పోలవరాన్ని గోదాట్లో ముంచేశారు. డయాఫ్రం వాల్ ధ్వంసం చేశారు. మేం ఈ పాజెక్టును 2027 జూన్‌లోగా జాతికి అంకితం చేస్తాం. ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఎమ్మెల్యేలు కూడా ప్రత్యక్షంగా చూడాలి.

తొలివెలుగు
జాతీయ దిన పత్రిక
మన భాష.. మన పత్రిక..




## 18వ వార్డులో ‘కమల‘ వికాసం!

- ఘన విజయం సాధించిన బీజేపీ అభ్యర్థి బుడ్డ సురేష్
- వార్డు అభివృద్ధికి అంకితమవుతా: సురేష్

**చౌటుప్పల్, ఫిబ్రవరి 13 (తొలివెలుగు):** చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తన సత్తా చాటింది. 18వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన బుడ్డ సురేష్ ప్రత్యర్థులపై ఘన విజయం సాధించారు. ఫలితాల అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన గెలుపుకు సహకరించిన ఓటర్లకు, అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం తనపై బాధ్యతను మరింత పెంచిందని, ప్రజల సహకారంతో 18వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. వార్డులోని మౌలిక సదుపాయాల కల్పనే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## 13వ వార్డు కౌన్సిలర్‌గా బత్తుల వాణి ఘనవిజయం

- వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: వాణి విప్లవ్ గౌడ్



**చౌటుప్పల్, ఫిబ్రవరి 13 (తొలివెలుగు):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ ఘనవిజయం సాధించారు. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో ఆమె తన సమీప ప్రత్యర్థిపై భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ఓటర్లకు, గెలుపు కోసం శ్రమించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం తనపై బాధ్యతను మరింత పెంచిందని, ప్రజల సహకారంతో 13వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆమె ఆకాంక్షించారు.

## పోలేపల్లి లక్ష్మీకి పట్టం కట్టిన 2వ వార్డు

- బీజేపీ అభ్యర్థి గెలుపుతో సంబరాలు
- ఓటర్ల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: లక్ష్మీ



**చౌటుప్పల్, ఫిబ్రవరి 13 (తొలివెలుగు):** చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో 2వ వార్డు ప్రజలు బీజేపీ అభ్యర్థి పోలేపల్లి లక్ష్మీకి అఖండ విజయాన్ని అందించారు. భారీ మెజారిటీతో విజయం సాధించిన లక్ష్మీని పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. వార్డులో కార్యకర్తలు పటాకులు పేల్చుతూ సంబరాలు నిర్వహించారు. విజయానంతరం పోలేపల్లి లక్ష్మీ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఓటు వేసిన ప్రతి ఓటరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. “ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా ఉంటూ 2వ వార్డు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాను. పార్టీ నాయకుల ప్రోత్సాహం, కార్యకర్తల అహర్నిశల కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది” అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని, పారదర్శకంగా సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. 2వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

## 7వ వార్డు కౌన్సిలర్‌గా కాసర్ల మంజుల గెలుపు

- కార్యకర్తల సమిష్టి కృషికి దక్కిన ఫలితం
- ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యం: మంజుల



**చౌటుప్పల్, ఫిబ్రవరి 13 (తొలివెలుగు):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 7వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిని కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి ఘన విజయం సాధించారు. ఫలితాల అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. తనపై నమ్మకముంచి ఓటు వేసిన ఓటర్లకు, గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు ప్రజల సహకారంతో 7వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ విజయం తనపై బాధ్యతను మరింత పెంచిందని, వార్డు సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె వివరించారు.

# చౌటుప్పల్‌లో ‘హస్తం‘ హవా.. మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా!



కొసనం రాకేష్ రెడ్డి, 1వ వార్డు (కాంగ్రెస్) | పోలేపల్లి లక్ష్మీ, 2వ వార్డు (బీజేపీ) | పల్లె లావణ్య, 3వ వార్డు (కాంగ్రెస్) | ఊదరి యాదయ్య, 4వ వార్డు (బీఆర్ఎస్) | కొయ్యడ శేఖర్, 5వ వార్డు (బీఆర్ఎస్) | ఆలే శ్రీలత, 6వ వార్డు (బీజేపీ) | కాసర్ల మంజుల, 7వ వార్డు (కాంగ్రెస్)



బద్రి గాలయ్య, 8వ వార్డు (కాంగ్రెస్) | మోగుదాల పావని, 9వ వార్డు (కాంగ్రెస్) | దేప రమ్య, 10వ వార్డు (కాంగ్రెస్) | గోశిక వినయ్ కుమార్, 11వ వార్డు (కాంగ్రెస్) | పాక చిరంజీవి, 12వ వార్డు (కాంగ్రెస్) | బత్తుల వాణి, 13వ వార్డు (కాంగ్రెస్) | ఊడుగు జ్యోతి, 14వ వార్డు (కాంగ్రెస్)



గడ్డం ఇందిరా, 15వ వార్డు (బిఆర్ ఎస్) | బత్తుల జయమ్మ, 16వ వార్డు (సీపీఎం) | చింతల ఉమామహేశ్వరి, 17వ వార్డు (కాంగ్రెస్ ఏకగ్రీవం) | బుడ్డా సురేష్, 18వ వార్డు (బీజేపీ) | పిల్లలమర్రి మధుసూదన్, 19వ వార్డు (కాంగ్రెస్) | మహమ్మద్ హన్ను బాయ్, 20వ వార్డు (కాంగ్రెస్)

- 20 వార్డుల్లో 13 స్థానాలు గెలిచిన కాంగ్రెస్
- బీఆర్ఎస్ 3, బీజేపీ 3, సీపీఎం 1 స్థానాలతో సరిపెట్టుకున్న ప్రతిపక్షాలు
- మున్సిపల్ చైర్మన్ పదవిపై ఉత్కంఠ

**చౌటుప్పల్, ఫిబ్రవరి 13 (తొలివెలుగు):** చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ప్రముఖ వార్తా సంస్థ ‘తొలివెలుగు’ వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. మొత్తం 20 వార్డులకు గాను 13 స్థానాలను కైవసం చేసుకుని పురపాలక సంస్థపై స్పష్టమైన ఆధిపత్యాన్ని సాధించింది. బీఆర్ఎస్ 3 స్థానాలు, బీజేపీ 3 స్థానాలు, సీపీఎం 1 స్థానంతో పరిమితమయ్యాయి. ఫలితాల ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరియగా, ఇతర పార్టీల్లో నిరాశ వాతావరణం కనిపించింది. చాలా వార్డుల్లో త్రిముఖ పోటీ నెలకొన్నప్పటికీ, ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారు. 2వ వార్డులో బీఆర్ఎస్‌పై బీజేపీ విజయం సాధించడం ఆసక్తికరంగా మారింది. 7, 8, 11 వార్డుల్లో గట్టి పోటీని ఎదుర్కొని కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు తీరాలకు చేరుకున్నారు. 15వ వార్డులో కాంగ్రెస్ నుంచి బలమైన పోటీ ఉన్నప్పటికీ బీఆర్ఎస్ విజయం సాధించింది. మొత్తం 13 స్థానాలు (ఒకటి ఏకగ్రీవంతో సహా) కాంగ్రెస్ ఖాతాలో పడటంతో మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ వశం కావడం దాదాపు లాంఛనప్రాయంగా మారింది. పట్టణ పాలనలో కీలక నిర్ణయాలు తీసుకునే స్థాయికి కాంగ్రెస్ చేరుకుంది. మున్సిపల్ చైర్మన్ పదవి ఎవరిని వరించనున్నదన్న అంశంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. పార్టీ అంతర్గత చర్చల అనంతరం చైర్మన్ అభ్యర్థిని ఖరారు చేసే అవకాశముంది. మొత్తంగా చౌటుప్పల్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడంతో స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ప్రారంభమయ్యాయి. చౌటుప్పల్ మున్సిపాలిటీలో గెలుపొందిన అభ్యర్థులందరికీ ‘తొలివెలుగు’ పత్రిక తరపున హార్దిక శుభాకాంక్షలు.

# ‘మునుగోడు నా ప్రాణం.. మిమ్మల్ని కడుపులో పెట్టుకుంటా’

- చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం
- చండూరు వీధుల్లో రాజగోపాల్ రెడ్డి విజయగర్జన
- వైఎస్సార్ - పులివెందుల అనుబంధాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్యే
- పేదలకు ఇళ్లు.. యువతకు భవిష్యత్తు మా లక్ష్యం

**చండూరు, ఫిబ్రవరి 13 (తొలివెలుగు):** మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించింది. నియోజకవర్గ పరిధిలోని చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఫలితాల అనంతరం చండూరులో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. ర్యాలీలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు నినాదాలతో పట్టణ వీధులను కదిలించాయి.

### అభివృద్ధే లక్ష్యం: రాజగోపాల్ రెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. చండూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తనపై, పార్టీపై, అభ్యర్థులపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో జరిగిన భూకబ్జాలు, వివాదాలకు తావులేకుండా పారదర్శక పాలన అందిస్తామని స్పష్టం చేశారు. గెలిచిన ఏడుగురు వార్డు కౌన్సిలర్ల తరఫున మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా కుటుంబ సభ్యుల్లా అండగా ఉంటామని పేర్కొన్నారు. “వైఎస్ రాజశేఖర్ రెడ్డికు పులివెందుల ఎలా ఉంటుందో, మునుగోడు నాకు అలా” అని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని తాను చేయనని అన్నారు. యువత మద్యానికి బానిసై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, వారిని కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో చండూరును సమగ్రంగా అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. ఇండ్లు లేని పేదలకు ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రతి వార్డులో 50 మందికి చొప్పున ఇళ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.



మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది.

### ఐక్యంగా సాగితే తిరుగులేదు: నెల్లికంటి సత్యం

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి మార్గదర్శకత్వంలో సీపీఐ - కాంగ్రెస్ పార్టీలు కలిసి పోటీ చేశాయని తెలిపారు. చండూరు మున్సిపాలిటీని మిత్రపక్షాలు కైవసం చేసుకోవడం ఐక్యత ఫలితమని పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి ప్రజల కోసం తపనపడుతూ వినూత్న ఆలోచనలతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ - సిపిఐ ఐక్యంగా కొనసాగితే నియోజకవర్గంలో తిరుగులేదని, కలిసికట్టుగా పనిచేస్తూ అభివృద్ధిని సాధిద్దామని పిలుపునిచ్చారు. మొత్తంగా





తొలివెలుగు
జాతీయ దిన పత్రిక
మన భాష.. మన పత్రిక..





## బృందావన్ ఫార్మాలో రియాక్టర్ల పేలుడు

- ఎగసిపడుతున్న మంటలు.. కార్మికుల హాహాకారాలు
- షార్ట్ సర్క్యూట్‌తోనే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక అంచనా
- భారీగా ప్రాణనష్టం జరిగినట్లు ఆందోళన



**చౌటుప్పల్, ఫిబ్రవరి 13 (తొలివెలుగు):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామ పరిధిలో ఉన్న బృందావన్ ఫార్మా కంపెనీలో శుక్రవారం భారీ పేలుడు సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా రియాక్టర్లు పేలినట్లు ప్రాథమిక సమాచారం. పేలుడు తీవ్రతతో భారీ శబ్దాలు వినిపించగా, మంటలు ఎగసిపడుతున్నాయి. పేలుడు సమయంలో విధుల్లో ఉన్న కార్మికులకు తీవ్ర ప్రాణనష్టం వాటిల్లి ఉండొచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఘటన సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించినట్లు సమాచారం. చౌటుప్పల్ మండలం మల్కాపురం, ఎల్లగిరి, ధర్మోజిగూడెం, తంగడపల్లి, లింగారెడ్డిగూడెం, అంకిరెడ్డిగూడెం, పంతంగి, కాట్రేవు తదితర గ్రామాలతో పాటు భూదాన్ పోచంపల్లి, బీబీనగర్ మండలాల పరిధిలో పలు బల్క్ డ్రగ్, ఇంటర్మీడియట్ ఔషధ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. గతేడాది జైకేసారం గ్రామంలోని ఎస్ఆర్ ఫార్మా కంపెనీలో కూడా అగ్నిప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. తాజా ఘటనతో పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పేలుడు కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అధికారులు విచారణ ప్రారంభించారు.




## మూడవ వార్డులో 'హస్తం' హవా.. లావణ్య ఘనవిజయం!

- నమ్మకాన్ని నిలబెట్టుకుంటా.. వార్డు ప్రజలందరికీ కృతజ్ఞతలు
- అభివృద్ధి బాటలో 3వ వార్డు: పల్లె లావణ్య సురేందర్ రెడ్డి



**చౌటుప్పల్, ఫిబ్రవరి 13 (తొలివెలుగు):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 3వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిని పల్లె లావణ్య సురేందర్ రెడ్డి ఘన విజయం సాధించారు. ఫలితాల అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. తనపై నమ్మకముంచి ఓటు వేసిన ఓటర్లకు, గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు ప్రజల సహకారంతో 3వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ విజయం తనపై బాధ్యతను మరింత పెంచిందని, వార్డు సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె వివరించారు.

## సామాన్యురాలికి పట్టం.. చౌటుప్పల్‌లో సీపీఎం జయభేరి!

- 16వ వార్డులో 374 ఓట్ల మెజార్టీతో జయమ్మ ఘనవిజయం



**చౌటుప్పల్, ఫిబ్రవరి 13 (తొలివెలుగు):** చౌటుప్పల్ పురపోరులో ఓటరు నాడి స్పష్టమైంది. ధనబలం, రాజకీయ ప్రాబల్యం కంటే సేవా దృక్పథానికే పట్టం కడుతూ 16వ వార్డు ప్రజలు సంచలన తీర్పునిచ్చారు. సీపీఎం అభ్యర్థి బత్తుల జయమ్మ తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి వెన్‌రెడ్డి సంధ్యపై 374 ఓట్ల భారీ ఆధిక్యంతో విజయం సాధించి రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యపరిచారు. ఈ విజయం సామాన్య కార్యకర్తల నైతిక బలానికి నిదర్శనమని స్థానికులు కొనియాడుతున్నారు. కేవలం గెలుపుతో సరిపెట్టుకోకుండా, వార్డులోని మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా బస్టాండ్, చెరువు భూముల పరిరక్షణే ధ్యేయంగా కొత్త కౌన్సిలర్ పనిచేయాలని, భూకబ్జాదారుల పట్ల కఠినంగా వ్యవహరించాలని వార్డు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఘన విజయం

- 13 సీట్లతో విజయభేరి
- విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ





**చౌటుప్పల్, ఫిబ్రవరి 13 (తొలివెలుగు):** చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 20 వార్డులకు గాను 13 స్థానాలను కైవసం చేసుకుని పట్టణంలో స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించింది. బీఆర్ఎస్ 3, బీజేపీ 3, సీపీఎం 1 సీట్లను గెలుచుకున్నాయి. ఫలితాల ప్రకటన అనంతరం శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు పట్టణంలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొని గెలుపొందిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు.

### చౌటుప్పల్ అభివృద్ధే నా లక్ష్యం: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. చౌటుప్పల్ పట్టణ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తనపై, పార్టీపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో జరిగిన భూకబ్జాలు, అవినీతి ఆరోపణలకు తావులేకుండా పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. గెలిచిన 13 మంది వార్డు కౌన్సిలర్ల తరఫున మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా కుటుంబ సభ్యుల్లా అండగా ఉంటామని పేర్కొన్నారు. "వైఎస్ రాజశేఖర్ రెడ్డి శిష్యులం డ మాటిస్తే మడమ తిప్పం" అంటూ తన నిబద్ధతను వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రతి వార్డులో 20 నుంచి 30 పేద కుటుంబాలు ఉన్నాయని, మొత్తం 500 - 600 కుటుంబాలను గుర్తించామని తెలిపారు. వారికి ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇళ్లు సహా వివిధ సంక్షేమ పథకాలతో పాటు 'కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్' ద్వారా సహాయం అందిస్తామని చెప్పారు. రాబోయే మూడు సంవత్సరాల్లో చౌటుప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన ఆయన, అవసరమైతే మంత్రి పదవి స్వీకరించి మరింత సేవ చేయడానికి సిద్ధమని స్పష్టం చేశారు.

### మిత్రపక్షాల ఐక్యతే విజయ రహస్యం: ఎమ్మెల్సీ సత్యం

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మార్గదర్శకత్వంలో సిపిఐ - కాంగ్రెస్ పార్టీలు కలిసి పోటీ చేశాయని తెలిపారు. మిత్రపక్షాలు చౌటుప్పల్ మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమన్నారు. రాజగోపాల్ రెడ్డి ప్రతి పేదవాడి గుండెల్లో స్థానం సంపాదించుకున్న నాయకుడని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ – సిపిఐ పార్టీలు ఐక్యంగా సాగితే నియోజకవర్గంలో తిరుగులేదని పేర్కొన్నారు. మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కలిసికట్టుగా కృషి చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

## 1వ వార్డులో కొసనం రాకేష్ రెడ్డి జయకేతనం!



**చౌటుప్పల్, ఫిబ్రవరి 13 (తొలివెలుగు):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన పట్టును చాటుకుంది. 1వ వార్డు కౌన్సిలర్‌గా ఆ పార్టీ అభ్యర్థి కొసనం రాకేష్ రెడ్డి ఘనవిజయం సాధించారు. ఫలితం వెలువడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో భారీ మెజారిటీని అందించిన ఓటర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయం తనపై బాధ్యతను మరింత పెంచిందని, ప్రజల సహకారంతో 1వ వార్డును మున్సిపాలిటీలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## 11వ వార్డులో గోశిక వినయ్ ఘనవిజయం

చౌటుప్పల్, ఫిబ్రవరి 13 (తొలివెలుగు): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక సంఘం 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన గోశిక వినయ్ కుమార్ ఘనవిజయం సాధించారు. శుక్రవారం వెల్లడైన ఫలితాల్లో ఆయన తన సమీప ప్రత్యర్థిపై భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ఓటర్లకు, గెలుపు కోసం సహకరించిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపు తనపై బాధ్యతను మరింత పెంచిందని, ప్రజల సహకారంతో 11వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన స్పష్టం చేశారు. వార్డు సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు.



## జ్యోతి 'విజయం'.. 14వ వార్డులో హస్తం హవా!

- 14వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి విజయం
- కృతజ్ఞతలు తెలిపిన ఊడుగు జ్యోతి



**చౌటుప్పల్, ఫిబ్రవరి 13 (తొలివెలుగు):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్‌గా కాంగ్రెస్ అభ్యర్థి ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్ ఘనవిజయం సాధించారు. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో ఆమె తన సమీప ప్రత్యర్థిపై స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన గెలుపుకు సహకరించిన ఓటర్లకు, అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వార్డు ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రాబోయే ఐదేళ్లలో 14వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ విజయం తనపై మరింత బాధ్యతను పెంచిందని, నియోజకవర్గ నాయకత్వం సహకారంతో వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

## నమ్మకానికి పట్టం.. 12వ వార్డులో 'చిరంజీవి' జయకేతనం!



**చౌటుప్పల్, ఫిబ్రవరి 13 (తొలివెలుగు):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన జోరును కొనసాగించింది. 12వ వార్డు కౌన్సిలర్‌గా ఆ పార్టీ అభ్యర్థి పాక చిరంజీవి ఘనవిజయం సాధించారు. ఫలితం వెలువడిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఓటు వేసిన ఓటర్లకు, గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ శ్రేణులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, మున్సిపాలిటీలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ విజయం తనపై బాధ్యతను మరింత పెంచిందని, ప్రజల సహకారంతో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చిరంజీవి పేర్కొన్నారు.


# ఖానాపూర్ మున్సిపాలిటీలో మిశ్రమ ఫలితాలు

**ఖానాపూర్ (తొలివెలుగు):** ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలే దక్కాయి నిర్మల్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిళాల ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు భారీ బందోబస్తు మధ్య జరిగింది ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీకి చెందిన 12 వార్డుల్లో 3 అధికార కాంగ్రెస్ పార్టీకి దక్కగా 1 స్వతంత్ర అభ్యర్థి గెలుపొంది వెంటనే కాంగ్రెస్ లో చేరడంతో నాలుగు చేరింది మొదటినుంచి పుంజుకున్న బిజెపి పార్టీ గతంలో 1ఒక్కటితో సరపెట్టు కోగా నేడు 4 కు పెంచుకోగలిగింది బి ఆర్ఎస్ పార్టీ సైతం, 4గురు కౌన్సిలర్లను గెలుచుకొని 12 లో తలా 4 చొప్పున అందులో ఖానాపూర్ మున్సిపాలిటీలో పడిపోయింది. 1 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గొర్రె తిరుమల 336 ఓట్లు రాగా సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై 31 మెజార్టీతో గెలుపొందింది అలాగే 2 వార్డులో చెందిన తాళ్లపల్లి రాజ గంగన్న 583 ఓట్లు రాగా సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 205 భారీ మెజార్టీతో గెలుపొందారు3 వార్డులో అనూహ్యంగా స్వతంత్ర అభ్యర్థి సాజిద బేగం జమల్ కురిషి 370 ఓట్లు పొంది సమీప బిజెపి అభ్యర్థిపై 21 ఓట్ల మెజార్టీతో గెలువగా 5 వార్డులో బి ఆర్ఎస్ అభ్యర్థి మేసా పోసానికి 458 ఓట్లు రాగా కేవలం నాలుగు ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి నేత పవిత్ర శ్యామ్ లపై గెలుపొందింది 6 వార్డులో అత్యంత ఉత్కంఠగా సాగిన బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థుల్లో బి ఆర్ఎస్ అభ్యర్థి మహమ్మద్ సోయాబ్ 453 ఓట్లతో సమీప బీజేపీ అభ్యర్థి పై 75 ఓట్ల తేడాతో గెలుపొందారు 7వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నిమ్మల రమేష్ 300 ఓట్లు సాధించి బిజెపి అభ్యర్థి పై స్వల్ప 12 ఓట్ల తేడాతో గెలుపొందారు 8 వ వార్డులో బిజెపి మహిళా అభ్యర్థి బొప్పారపు సత్యవతి 524 ఓట్లు రాగా సమీప కాంగ్రెస్ అభ్యర్థి పై 123 ఓట్లతో గెలుపొందింది 9వ వార్డుకు చెందిన అంకం మౌనిక మహేందర్ బిజెపి అభ్యర్థి సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై 117 ఓట్లతో గెలుపొందారు 10 వార్డులో బండి పల్లి సింధుజ ప్రకాష్ గౌడ్ 439 ఓట్లు రాగా సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై 116 ఓట్ల తేడాతో గెలుపొందారు 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి చిన్నం సత్యనారాయణ (రాజుర సత్యం ) కాంగ్రెస్ అభ్యర్థి 685 కోట్లతో సమీప బిజెపి అభ్యర్థి పై 178 ఓట్లతో గెలుపొందడం గమనార్హం పట్టణంలో గల కాంగ్రెస్ ఎతర పార్టీలన్నీ, జేఏసిలు ఒకటైన రాజురా సత్యం గెలుపును అడ్డుకోలేకపోయారు12 వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి తొడసం ఇందిరా 554 ఓట్లతో సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 126 మెజార్టీతో గెలుపొందారు.

# అదిలాబాదులో మరోసారి వికసించిన కమలం

**ఆదిలాబాద్ (తొలివెలుగు):** అదిలాబాద్ లో భారతీయ జ నతా పార్టీ మరోసారి తమ స త్తా చాటుకుంది. అదిలాబాద్ లో మరోసారి కమలం వికసిం చింది గతంలో బీజేపీ ఎమ్మెల్యే స్థానంను కైవసం చేసుకున్న అ నంతరం ఎంపీ స్థానం ను కూ డా దక్కించుకుంది. అంతేకాదు మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఆ దిలాబాద్ లో తమ సత్తా ఏం టో నిరూపించుకుంది. అత్యధి క స్థానాలు కైవసం చేసుకుని ఆదిలాబాద్ బల్దియా పీఠంపై జెండా ఎగురవేసేందుకు సిద్ధ మైంది. కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటలు మరోసారి కొం పముంచాయి. ఆ పార్టీలో గ తంలో వర్గ విభేదాలతో సతమ తమవుతూ నాయకులు ఎవరి తోవన వారు తమ కార్యక లాపాలను నిర్వహించారు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో చేదు అనుభవాలను చూసిన ఆ పార్టీ పార్టీ నుంచి సస్పెండ్ అయిన సీనియర్లందరినీ మ ళ్లీ ఆక్కున చేర్చుకొని గత పం చాయతీ ఎన్నికల్లో ను మళ్లీ ఈ మున్సిపల్ ఎన్నికల్లోను రం గంలోకి దిగారు. ఎంతో ఉత్సాహంతో ఏకతాటిపై ఉన్నట్లు నటించిన సీనియర్ నాయకులు మళ్లీ ఈ బల్లి ఎన్నికల్లోను తమ అసంతృప్తిని మరోసారి బహిర్గతం చేశారు. సీ ఎన్నడూ లేని విధంగా ఈ బల్ది ఆ ఎన్నికల తలపడేందుకు కాంగ్రెస్ పార్టీ నుంచి అనేకమంది టిక్కెట్లు ఆశించి తమ నామినేషన్లను దాఖలు చేశారు. అయితే అనేకమంది ఆశించి టికెట్ లభించగా భంగపడ్డారు అయితే కొందరు గెలిచే సత్తా ఉన్నప్పటికీ వారికి టికెట్లు దక్కినట్టే దక్కి చివరి క్షణంలో రద్దు కావడంతో వారు స్వతంత్ర అభ్యర్థులుగా రెబల్సా రంగంలోకి దిగి తమ సత్తా ఏమిటో చూపించారు. స్వతంత్ర అభ్యర్థుల్లో దాదాపు నలుగురు కూడా కాంగ్రెస్ రెబల్స్ గానే పోటీ చేసినట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ, పార్ల మెంట్ ఎన్నికల్లో తోకముడి చి న పంచాయతీ ఎన్నికల్లో కొద్దిగా పుంజుకుందని భావించిన తరుణంలోనే బంద్ ఆ ఎన్నికల్లో రావడంతో ఆ పా ర్టీ మరోసారి ఘోర పరాజయాన్ని చవిచూసింది. గతంలో జిల్లా అధ్యక్షుడు లేకపోవడం వల్ల పార్టీ అంతగా పుంజుకోలేదని భావించారు బీసీసీ నియామకం తర్వాత జరిగిన ఈ రెండో ఎన్నికల్లో కూడా ఆ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ బల్దియా ఎన్నికల్లో నాయకుల మధ్య సఖ్యత సమన్వయం లేకపోవడం వల్లనే ఘోర పరాజయం చెవి చూసినట్లు అంతర్గతంగా ఆ పార్టీ నేతలు సమావేశంలో జరుపుతున్నట్టు తెలుస్తోంది. ఈ కుమ్ములు ఆటలే పార్టీ కొంపముంచాయని భావిస్తున్నారు. అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటా మని గంటా పతంగా చెప్పిన కాంగ్రెస్ పార్టీ నేతలు కనీసం మ్యాజిక్ ఫిగర్ కు కూడా చేరు కోలేకపోయారు. అదిలాబాద్ బల్దియా పై జెండా ఎగరవేసేం దుకు ఆహర్నిశలు శ్రమపడింది అన్ని వర్గాలు ఏకమై దండయా త్ర చేసినట్లుగా అభ్యర్థుల గెలుపుకు చెమటోడిచ్చిన ఆ పార్టీ నాయకులు చివరికి బల్ది ఆపై పెత్తనం చెలాయించ లేక పోయారు. కేవలం 10 వార్డు ల్లో గెలిచి తన పరువును కాపా డుకుంది. అంతే కాకుండా గ తంలో భారత రాష్ట్ర సమితి ఆధీనంలో ఉన్న ఆదిలాబాద్ బల్దియా ను ఈసారి బిజెపికి అప్పగించినట్లు అయింది. బి ఆర్ ఎస్ ఆధీనంలో ఉన్న ఆది లాబాద్ బల్దియా పై ఒక్క సా రిగా పూర్తిగా పట్టు కోల్పోయిం ది. గత ఎంపి, ఎమ్మెల్యే ఎన్ని కల్లో సైతం పరాభవం చెవి చూ సినా పార్టీ మునిసిపల్ ఎన్నిక ల్లోను ఓటమి చవిచూసింది. అయినప్పటికీ ఆరు వార్డుల్లో తన అభ్యర్థులను గెలిపించు కొని పార్టీ పరువు కాపాడు కుం ది ఈసారి కూడా ఆదిలాబాద్ బంద్ ఆపై గులాబీ జెండా ఎగు రవేస్తామని ఆ పార్టీ నాయకు లు ఘంటా పతంగా చెప్పారు. అయినప్పటికీ ఆ పార్టీని అం తగా ప్రజలు ఆదరించలేకపో యారు. చివరికి ఆ పార్టీ నుం చి చైర్మన్ గా వ్యవహరించిన మాజీ మంత్రి కుమారుడు జోగు ప్రేమేందర్ తన వార్డులో ఘోరంగా పరాజయం పాల య్యారు. అక్కడ ఎంఐఎం అ భ్యర్థి విజయం సాధించారు. ఈసారి అనుకున్నట్లుగానే స్వ తంత్రులు తమ సత్తా చాటి చూపించారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌పై ఎగిరిన కాంగ్రెస్ జెండా



**మంచిర్యాల,(తొలివెలుగు):** ఈ విజయంలో కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పట్టుదలతో చేసిన శ్రమ కీలకంగా నిలిచింది. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ఎన్నికల సమయంలో సమన్వయంతో నడిపిన ప్రచారం గెలుపుకు దోహదపడ్డాయని రాజకీయ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. అలాగే జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ సుడిగాలి పర్యటనలు చేసి, కుటుంబ సభ్యులతో కలిసి ఓటర్లను కలుసుకొని అభ్యర్థించడం కూడా పార్టీకి బలంగా మారింది. సర్వే సంస్థల అంచనాలకు అనుగుణంగానే ఫలితాలు వెలువడ్డాయి. కాంగ్రెస్ తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నుంచి 8 మంది, భారతీయ జనతా పార్టీ నుంచి 5 మంది అభ్యర్థులు గెలుపొందారు. జనసేన పార్టీ నుంచి ఒకరు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి ఇద్దరు, స్వతంత్ర/రెబల్ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో మహిళా అభ్యర్థులు భారీ సంఖ్యలో గెలుపొందడం రాజకీయంగా కీలక మలుపుగా భావిస్తున్నారు. అదేవిధంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి తొలిసారి పోటీ చేసి ముగ్గురు గెలుపొందడం సంచలనంగా మారింది. స్థానికత, పరిచయాలు, వ్యక్తిగత ప్రభావం వంటి అంశాలు కొన్ని చోట్ల కీలకంగా పనిచేశాయని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ప్రధాన పార్టీలకు ఎక్కువగా పార్టీ గుర్తే పనిచేసిందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. మధ్యాహ్నం తర్వాత తుది ఫలితాలు వెల్లడికావడంతో కౌంటింగ్ కేంద్రానికి 100 మీటర్ల అవతల పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు ప్రారంభించారు. ఆయా వార్డుల్లో బైక్ ర్యాలీలు, పార్టీ జెండాలతో జైజై నినాదాలు, పటాసుల మోతతో విజయోత్సవాలు అంబరాన్ని తాకాయి. స్వీట్లు పంచుకొని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ నెల 16న జరిగే మేయర్, ఉపమేయర్ ఎన్నికల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. అయితే బీ-ఫారం ఇచ్చిన దశలోనే మేయర్ పీఠం ఎవరికి అన్న విషయాన్ని పార్టీ అంతర్గతంగా స్పష్టం చేసినట్లు సమాచారం. పేరు మాత్రం రహస్యంగానే ఉంచారు. మొత్తానికి ఎన్నికల నిర్వహణ నోటిఫికేషన్ నుంచి ఫలితాల వరకు ప్రశాంతంగా సాగింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పర్యవేక్షణలో, మంచిర్యాల ఏసీపీతో పాటు ఉన్నతాధికారులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తలేదు. ఎన్నికలు, ఫలితాలు సజావుగా ముగియడంతో ప్రజలు, అన్ని పార్టీల నాయకులు ఊపిరి పీల్చుకున్నారు.

**మంచిర్యాల 57వ డివిజన్‌లో ఉత్కంఠ.. రీకౌంటింగ్‌కు బీజేపీ డిమాండ్......**

కాగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్‌లో ఓట్ల లెక్కింపులో ఉత్కంఠ కొనసాగింది. ఈ డివిజన్ లో కార్పొరేషన్ మేయర్ అబ్యర్థిగా ప్రటించిన బిజెపి అభార్తి పోటీ లో ఉన్నారు .ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగాయంటూ బీజేపీ అభ్యర్థి రీకౌంటింగ్ కోరారు. మొదటి కౌంట్‌లో అభ్యర్థి బుద్ధి రామచందర్‌కు 5 ఓట్ల ఆధిక్యం లభించినట్లు అధికారులు ప్రకటించారు. అయితే లెక్కింపులో స్పష్టత లేదని ఆరోపిస్తూ బీజేపీ అభ్యర్థి గాజుల మహేష్ గౌడ్ రీకౌంటింగ్‌కు డిమాండ్ చేశారు. దీంతో అధికారులు మరోసారి అన్ని రౌండ్ల ఓట్లను తిరిగి లెక్కించనున్నారు. ఈ పరిణామాలు రెండు వర్గాల్లో టెన్షన్‌కు దారి తీశాయి.

# ప్రైవేట్ కాంటాల పెత్తనం రైతు శ్రమకు తగిన ధర దొరుకుతుందా?

**ఆసిఫాబాద్, (తొలివెలుగు):** ఆసిఫాబాద్‌లో ప్రైవేట్ పత్తి దళారుల ఆధిపత్యం రైతుల కష్టానికి న్యాయం ఎప్పుడెప్పుడనేది గమనార్హం. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంగా పత్తి సీజన్ ప్రారంభమైన నాటినుంచి ప్రధాన రహదారికి ఇరువైపులా ప్రైవేట్ కాంటాలు వరుసగా ఏర్పడటం చర్చనీయాంశంగా మారింది. తాత్కాలిక షెడ్లు, తూకం యంత్రాలు, పెద్ద ఎత్తున నిల్వ చేసిన పత్తి కట్టలు చూస్తే ఇవి అధికారిక జిన్నింగ్ మిల్లులా అనిపిస్తున్నాయి. కానీ రైతులు చెబుతున్న వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందని తెలుస్తోంది. మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోళ్లు ప్రభుత్వం ప్రతి సంవత్సరం పత్తికి కనీస మద్దతు ధర ప్రకటిస్తుంది. అయితే ఆ ధర రైతులకు నిజంగా అందుతోందా అన్న ప్రశ్నకు సమాధానం మాత్రం నిరాశ కలిగించేలా ఉందని రైతులు వాపోతున్నారు. తేమ ఎక్కువగా ఉంది ఫైబర్ నాణ్యత తగ్గింది. మిశ్రమం ఉంది వంటి కారణాలు చూపుతూ క్వింటాల్‌కు వందల రూపా యలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అత్యవసరంగా నగదు అవసరం ఉన్న రైతులు ఆ తగ్గింపు ధరలకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని చెబుతున్నారు. పెరుగుతున్న సాగు ఖర్చులు పత్తి సాగు ఖర్చులు సంవత్సరానికొకసారి పెరుగుతున్నాయి. ఈ ఖర్చులన్నీ పెట్టి చివరికి సరైన ధర దక్కకపోతే రైతుల ఆర్థిక స్థితి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తమవుతోంది.

**రహదారుల పక్కనే కాంటాలు ట్రాఫిక్ సమస్యలు**

ప్రధాన రహదారి పక్కనే పత్తి బండ్లు వరుసగా నిలిపి కొనుగోళ్లు జరపడం వల్ల ట్రాఫిక్‌కు ఆటంకం కలుగుతోందని స్థానికులు అంటున్నారు. పత్తి కట్టలు రహదారికి ఇరువైపులా పేరుకుపోవడం, ట్రక్కులు నిలిపి వేయడం వంటివి ప్రమాదాలకు దారితీసే అవకాశముందని చెబుతున్నారు. ఈ కాంటాలకు సరైన అనుమతులు ఉన్నాయా? తూకం యంత్రాలు ధృవీకరించబడ్డవేనా? అన్న అంశాలపై స్పష్టత లేకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది. అధికారుల పర్యవేక్షణ ఎక్కడ? రైతుల ప్రకారం, పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు సమగ్రంగా తనిఖీలు నిర్వహించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పత్తి కొనుగోళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేసే దళారులపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారిక కొనుగోలు కేంద్రాలు సమయానికి పనిచేస్తే, వేగవంతమైన చెల్లింపులు ఉంటే రైతులు ప్రైవేట్ దళారుల వద్దకు వెళ్లరని వారు అభిప్రాయపడుతున్నారు. రైతుల కుటుంబాలపై ప్రభావం పత్తి రైతుల ఆదాయం ప్రధానంగా ఒకే సీజన్‌పై ఆధారపడుతుంది. ఆ సీజన్‌లోనే ధరలు తగ్గిపోతే కుటుంబాల ఆర్థిక స్థితి దెబ్బతింటుంది. పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, అప్పుల చెల్లింపులు ఇతర ఏదైనా ఖర్చులు పెరుగుతాయి. ఈ ఆదాయంపైనే ఆధారపడి ఉంటాయి. సరైన ధర రాకపోతే రైతులు అప్పుల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. రైతు సంఘాల ప్రధాన డిమాండ్లు మద్దతు ధరకు కట్టుబడి కొనుగోళ్లు జరిగేలా కఠిన పర్యవేక్షణ,అక్రమ ప్రైవేట్ కాంటాలపై తక్షణ చర్యలు తూకం యంత్రాల తనిఖీలు, పారదర్శకత,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది పెంపు రైతులకు తక్షణ చెల్లింపుల వ్యవస్థ పరిష్కారం ఏంటి?రైతులకు న్యాయం చేయాలంటే ప్రభుత్వ యంత్రాంగం చురుకుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అంటున్నారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి పత్తి కొనుగోళ్లను పర్యవేక్షించాలి. రైతులకు అవగాహన కల్పించి, అధికారిక మార్కెట్ యార్డుల్లోనే విక్రయించేందుకు ప్రోత్సహించాలి. మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేయాలి. పత్తి రైతు కష్టం వృథా కాకుండా, న్యాయమైన ధర దక్కేలా చర్యలు తీసుకోవడం అత్యవసరం. లేదంటే ప్రైవేట్ దళారుల ఆధిపత్యం మరింత పెరిగి, రైతుల ఆర్థిక స్థితి సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని జిల్లావాసులు కోరుతున్నారు.





# సైబర్ మోసాలు - అక్షరాస్యతపై అవగాహన

**టీజీబీ - నాబార్డ్ - రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో**

**నేరడిగొండ ఫిబ్రవరి 13( ప్రజాజ్యోతి):** బొరిగాం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ( డిజిబి), నాబార్డ్ మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఆర్బిఐ ) సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు గ్రామీణ ప్రజలు, రైతులు, ద్వాక్రా సంఘాల మహిళలకు బ్యాంకింగ్ సేవలు, రుణ సదుపాయాలు, బీమా పథకాలు మరియు సైబర్ భద్రత అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. సదస్సులో టీజీబీ మేనేజర్ విజిత్ దీక్షిత్ మాట్లాడుతూ, పంట రుణాలు (కిసాన్ క్రెడిట్ కార్డ్) సకాలంలో పునరుద్ధరించుకోవడం, క్రమం తప్పకుండా చెల్లించడం ద్వారా రైతులకు వడ్డీ రాయితీలు లభిస్తాయని తెలిపారు. సమయానికి రుణాలు చెల్లించే వారికి వడ్డీ రేటు 3 శాతానికి పరిమితమవుతుందని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ పథకాల ప్రయోజనాలు కూడా నిబద్ధతతో రుణాలు చెల్లించే రైతులకు సులభంగా వర్తిస్తాయని చెప్పారు. బ్యాంకు ఖాతాల్లో కనీస నిల్వను ఉంచుకోవడం వల్ల బీమా పథకాల లాభాలు కొనసాగుతాయని సూచించారు. ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్ అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద సంవత్సరానికి రూ.436 ప్రీమియంతో రూ.2 లక్షల జీవిత బీమా లభిస్తుందని, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద సంవత్సరానికి రూ.20 చెల్లిస్తే రూ.2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు. తక్కువ వ్యయంతో కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించవచ్చని పేర్కొన్నారు. సైబర్ మోసాలపై

